జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
మంగళవారం | 22 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 10

# చొప్పదండిలో కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కలెక్టర్

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారంచొప్పదండి మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రాన్ని కలెక్టర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడి పల్లి సత్యం తో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, తహసీల్దార్ నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్, మార్కెట్ కమిటీ సెక్రటరీ రాజేశ్వరి, అధి కారులు, నాయకులు,రైతులు పాల్గొన్నారు.





# నిర్వహణ లేక.. నిరుపయోగంగా బస్టాండ్

2 లో..

బస్టాండ్ లోపలికి రాని బస్సులు..

దుమ్ముతో కూరుకుపోయి.. అపరిశుభ్రంగా మరుగుదొడ్లు

మందుబాబులకు అడ్డాగా బస్టాండ్...

ప్రయాణికులకు ఎండ,వాన నుండి రక్షణనిచ్చే ప్రయాణ ప్రాంగణాలు నేడు నిర్వహణ లేక నిరుపయోగంగా మారుతున్నాయి.గత కొన్నేళ్లుగా వాటిని వినియోగించు కోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టీసీ సేవలను విస్తృతం చేయాలనే ఉద్దేశ్యంతో మండల కేంద్రాల్లో,గ్రామాల్లో వీటిని నిర్మించారు.నిర్మించిన కొంత కాలానికే వాటికి ఉపయోగించకపోవడంతో నేడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయి.కొడిమ్యాల మండల కేంద్రంలోని బస్టాండ్ నిరుపయోగంగా మారి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిపోయింది.

◆ కొడిమ్యాల, ప్రజాజ్యోతి

# పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిది

## పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

కరీంనగర్ క్రైం, అక్టోబర్ 21,ప్రజాజ్యోతి,

పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిదని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి అన్నారు,సోమ వారం పోలీస్ అమరవీరుల దినోత్సవంసందర్భంగాకరీంన గర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రం లోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద ఫ్లాగ్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి హాజరయ్యారు.అమ రవీరుల విగ్రహానికి

మిగతా 2 లో...






# ఏఎల్పీ కార్మికులపై... ఓవర్ యాక్షన్

- తిరిగి ఇస్తానని రూ. లక్షలు వాసులు
- తిరిగివ్వకుండా బదిలీకి ప్రయత్నాలు



2 లో...

## పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిది పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి





(మొదటి పేజీ తరువాయి...)

కరీంనగర్ సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించాయి.అనంతరం దేశవ్యాప్తంగా అమరులైన పోలీసులను స్మరించుకున్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ తో పాటు ఇతర పోలీసు అధికారులు,అమరవీరుల కుటుంబ సభ్యులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి మాట్లాడుతూ పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా దేశ రక్షణకోసం,సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసులను ఫ్లాగ్ డే సందర్భంగా స్మరించుకుని నివాళులు అర్పించామన్నారు. దేశవ్యాప్తంగా 200 మందికి పైగా పారా మిలిటరీ,రాష్ట్ర పోలీసులు అమరులయ్యారన్నారు.వారి త్యాగాలు ఎప్పటికీ వృధా కావన్నారు.అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు ప్రశాంతంగా ఉండేలా శాంతి భద్రతలు కాపాడే విధంగా విధులు నిర్వహిస్తామన్నారు.అమరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమీషనర్ మాట్లాడి వారి సేవలను కొనియాడారు.వారికి గల సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు,సిబ్బంది,పోలీసు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వహణ లేక...
# నిరుపయోగంగా బస్టాండ్

**కొడిమ్యాల, అక్టోబర్ 21, ప్రజాజ్యోతి**

కొన్ని సంవత్సరాల క్రితం ఓ దాత ప్రజల సౌకర్యార్థం కోట్ల భూమి ప్రయాణ ప్రాంగణం కోసం విరాళంగా ఇచ్చిన నేడు నిరుపయోగంగా మారింది.వాటి నిర్వహణను స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు పట్టించుకోకపోవడం వల్లే నిరుపయోగంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### బస్టాండ్ లోపలికి రాని బస్సులు...

గత కొన్ని సంవత్సరాలుగా ఈ బస్టాండ్ లోకి బస్సులు రాకపోవడం వల్ల ప్రయాణికులు రోడ్డు పైన నిలబడి బస్సులు ఎక్కుతున్నారు.దీంతో ప్రయాణికులు అనేక రకాల ఇబ్బందులను ఎ దుర్కొంటున్నారు. వేముల వాడ నుండి జగిత్యాలకు ప్రతి అరగంటకు ఒక బస్సు ఈ దారి గుండా నిత్యం ప్రయాణిస్తుంటాయి. ప్రయాణికుల సమస్యలను పలువురు ఇప్పటికే చాలా సార్లు ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు.అయినా కూడా అధికారులు పట్టించుకోకపోవడంతో ఎలాంటి ప్రయోజనం లేదు.



### దుమ్ముతో కూరుకుపోయి.. అపరిశుభ్రంగా మరుగుదొడ్లు

ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ఈ బస్టాండ్ ప్రస్తుతం దుమ్ముతో పేరుకుపోయింది.ఇలా దుమ్ముతో పేరుకుపోయి ఉండటం వలన క్రమక్రమంగా శిథిలావస్థకు చేరుతుంది.ప్రాంగణాల్లో మరుగుదొడ్లు,పరిసరాలు శుభ్రంగా లేకపోవడంతో లక్షల రూపాయల ప్రజాధనం ఖర్చు పెట్టి నిర్మించిన ఈ బస్టాండ్ ప్రస్తుతం నిరుపయోగంగా మారింది.

### మందుబాబులకు అడ్డాగా బస్టాండ్

ప్రయాణ ప్రాంగణం రాత్రి సమయంలో మందుబాబులకు అడ్డాగా మారుతుంది.అనునిత్యం అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్టాండ్ ను వినియోగంలోకి తేవాలని,బస్సులు బస్టాండ్ లోపలికి వచ్చేటట్లు చూడాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.



### ప్రాంగణాన్ని వాడుకలోకి తేవాలి



కొడిమ్యాల బస్టాండ్ అసాంఘిక పనులకు నిలయంగా మారుతోంది.దాతల ఆశయం నీరుగారుతోంది.ఆర్టీసీ వారు ఇకనైనా పట్టించుకోని ప్రాంగణాన్ని వాడుకలోకి తీసుకురావాలి.

–పర్లపల్లి ప్రభుదాస్, స్థానికుడు

### ఆర్టీసీ అధికారులు స్పందించాలి



ఆర్టీసీ అధికారులు స్పందించి లక్షల రూపాయలతో నిర్మించిన ప్రయాణ ప్రాంగణం వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. ప్రయాణ ప్రాంగణాల్లో కంట్రోలర్ లను నియమించి పరిసరాలను,మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచితే ప్రయాణీకులు కూర్చోడానికి అవకాశం ఉంటుంది. –కొత్తూరి స్వామి, స్థానికుడు

# ఏఎల్పీ కార్మికులపై...
# ఓవర్ యాక్షన్




**రామగిరి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):**

భాధ్యతయుతమైన స్థానంలో ఉండి, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని కార్మికుల సహకారంతో సాధించల్సిన ఓ అధికారి తన పరిధి దాటి "ఓవర్ యాక్షన్"చేస్తున్న వైనంపై ఏఎల్పి ఏరియాలోని కార్మికుల్లో ప్రధాన చర్చకొనసాగుతుంది. అందిన కాడికి రూ.లక్షలు వసూలు చేసి, తీరా తిరిగి చెల్లించకుండా ఆ అధికారి బదిలీకీ ప్రయత్నాలు చేస్తున్నడని సమాచారం. కారుణ్య నియామకాల ద్వారా ఏఎల్పి గనిలో విధుల్లో చేరిన నూతన ఉద్యోగులను సదరు అధికారి మచ్చిక చేసుకొని, తనకు ఒక వ్యాపారం ఉందని, దాని డెవలప్మెంట్ చేసే క్రమంలో డబ్బులు అవసరమయ్యాయని చెప్పి ఆ కార్మికుల దగ్గర నుండి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.ఇలా తన మాటల్ని నమ్మి డబ్బులు ఇచ్చిన వారికి ఆయన పరిధి దాటి "ఓవర్ యాక్షన్"తో ప్రత్యేక సౌలభ్యలు కల్పిస్తూ ఫుల్ ప్లేడేలు, అవసరం అనుకుంటే మాస్టర్ వేసి మరి ఇంటికి పంపించే వెసులుబాటు కనిపిస్తున్నరని, అడిగిన డబ్బులు ఇవ్వని వారిని కష్టతరమైన పనులకు పంపుతూ వారిని టార్గెట్ చేస్తున్నట్లు వినికిడి. సదరు అధికారి ఇలా తన అధికారాన్ని దుర్వినియోగపరిచి రెండు నెలల్లో తిరిగి ఇస్తానని చెప్పి తీసుకున్న డబ్బులను సంవత్సరాలు గడిచిన తిరిగి ఇవ్వకుండా, అందిన కాడికి లక్షల రూపాయలు వసూలు చేసి, నమ్మి డబ్బులు ఇచ్చిన వరకీ కుచ్చు టోపీ పెట్టి ఏఎల్పి ఏరియా నుండి ఇతర ఏరియాలకు వెళ్ళందుకు బదిలీ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఏఎల్పి లో జరిగిన ఈ తంతు ప్రస్తుతం కార్మికులను మనోవేదనకు గురిచేస్తుంది. చేరింది కారుణ్య నియామకంతో కొత్త ఉద్యోగంలో, డబ్బులు అడిగింది పై అధికారి అన్న భావంతో భయంతోనో, భక్తితోనో డబ్బులు ముట్టజెప్పిన వారిని సదరు అధికారి నట్టేట ముంచే ప్రయత్నం చేస్తూ, ఎన్నో ఆకాంక్షలతో విధుల్లో చేరిన కార్మికుల ఆశలకు.. ఆదిలోనే అనుమానాలు రేకెత్తిస్తున్నడు. ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరుస్తూ, గనులపై మోసాలకు పాల్పడుతూన్నా సదరు అధికారిపై విజిలెన్స్ విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా చర్యలు చేపట్టలని బాధిత కార్మికులు కోరుతున్నారు.

# దళిత బంధు నిధుల కోసం ప్రజావాణి లో దరఖాస్తు





**జమ్మికుంట, అక్టోబర్21 (ప్రజాజ్యోతి):**

హుజురాబాద్ నియోజకవర్గంలో గత తెలంగాణ ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద దళితులకు అందించిన దళిత బంధు రెండో విడత నిధులు త్వరగా విడుదల చేయాలని కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో దరఖాస్తు చేసినట్లుగా దళిత బంధుసాధన సమితి సభ్యులు తెలిపారు.. కరీంనగర్ కలెక్టరేట్లో సోమవారం నిర్వహించే ప్రజావాణికార్యక్రమానికిహుజురాబాద్ నియోజకవర్గం నుండి సుమారు 200 మంది దళిత బంధు రెండో విడత రానటువంటి బాధితులు దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు..ఈ సందర్భంగా దళిత బంధు సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ దళితబందు రెండవ విడత పై కాంగ్రెస్ ప్రభుత్వం గత 10నెలల నుండి ఇప్పటివరకు ఏలాంటి స్పష్టత ఇవ్వకుండా దళితులను చిన్న చూపు చూస్తుందనిహుజురాబాద్ నియోజకవర్గంలో సుమారుగా 4900పై చిలుకు బాధితులు ఉన్నారని రెండవ విడతపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వాళ్ళ చాలా మంది రోడ్డున పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 26వ తేదీన తెలంగాణ రాష్ట ప్రభుత్వం నిర్వహించే క్యాబినెట్ సమావేశంలో దళిత బందు రెండవ విడత నిధులపై స్పష్టమైన ప్రకటన చేసేలాగా జిల్లా కలెక్టర్ పై అధికారుల దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ప్రజావాణిలో వినతిపత్రం అందించామని తెలిపారు..క్యాబినెట్ సమావేశంలో దళిత బంద్ పై ప్రకటన చేయకుంటే రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఉన్న దళితులందరిని ఏకం చేసి సచివాలయం ముట్టడి చేయడానికి దళితులు అంత సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వనికి హెచ్చరికలు జరిచేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి సభ్యులు, నియోజకవర్గంలోని దళిత బంధు బాధితులు పాల్గొన్నారు..

# రాష్ట్రంలో హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ప్రభుత్వ ప్రైవేటు సెక్టార్లలో బస్తా కామన్ రేట్ ప్రకటించాలి**

**హమాలి కార్మికులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలి**

**బీహార్ కార్మికుల వెట్టిచాకిరికి విముక్తి కలిగించాలి**

**తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వేలాదిమంది హమాలి కార్మికులతో జిల్లా మహాసభ**




**జమ్మికుంట, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):**

తెలంగాణరాష్ట్రప్రభుత్వంహమాలీసంక్షేమబోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వప్రైవేటు సెక్టార్లలో బస్తాకామన్‌రేట్ విధానం ప్రకటించాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుంటి సామ్రాజ్యం, అన్నాడి వెంకట్రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మికుంట పట్టణంలోని సాయి అంజన్న ఫంక్షన్ హాల్ లో తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జంగ సంపత్ అధ్యక్షతన జిల్లా మహాసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి వేలాది సంఖ్యలో హమాలీ కార్మికులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైె కార్మికుల భద్రత భరోసా పై ఉమ్మడి కరీంనగర్ రీజియన్ ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ కమిషనర్ తానయ్య, లేబర్ కమిషనర్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ప్రావిడెంట్ ఫండ్ ఆవశ్యకత తదితర అంశాలపై హమాలి కార్మికులకు అవగాహన కల్పించారు. వివిధ సంస్థలు స్థలాలు ప్రదేశాలలో పనిచేస్తున్న హమాలీకార్మికులు ప్రావిడెంట్ ఫండ్ పైఅవగాహన కలిగి ఉండాలని కనీస సభ్యుల సంఖ్య 20 ఉన్నవారు పిఎఫ్ కలిగి ఉండాలని యజమానులు తప్పనిసరిగా హమాలీకార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ చెల్లించాలని పలు సూచనలు చేశారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కార్మిక చట్టాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయని పనిచేసే చోట హమాలీ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో భద్రత భరోసా నింపడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హమాలి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, హమాలీ కార్మికులను అన్ని విధాల గుర్తించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ద్వంద వైఖరితో కార్మిక చట్టాలను కాలరాస్తూ రాష్ట్రంలో కాంట్రాక్ట్ (టెండర్ విధానం) వ్యవస్థ తీసుకురావడంతో ఆయా గోదాముల యజమానులు వలస కార్మికులతో తక్కువ రేటు చెల్లించి పనులు చెక్కపెట్టుకుంటు స్థానిక హమాలీ కార్మికుల కడుపు కొడుతున్నారని రాష్ట్రవ్యాప్తంగా బస్తా కామన్ రేట్ విధానం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక క్షేత్రమైన కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది హమాలి కార్మికులు బరువులు బస్తాలు మోస్తూ భద్రత భరోసా లేకుండా యజమానుల ఒత్తిడితో చాలీచాలని వేతనాలతో భయాందోళనల మధ్య బతుకులు సాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ రంగ గోదాములైన ఎస్ డబ్ల్యూ సి, సీడబ్ల్యూ సి, వేర్ హౌస్ గోదాములలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సైతం యజమానులు పిఎఫ్ చెల్లించడం లేదన్నారు.ఏ ప్రాంతంలోనైనా మోసే బస్తా బరువు ఒక్కటే అయినప్పటికీ రేట్లలో మాత్రం వ్యత్యాసం చూపిస్తూ స్థానిక హమాలీ కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తూన్న యజమానులు బీహార్ వలస కార్మికులను ఎరచూపుతూ తక్కువ రేట్లు చెల్లించి స్థానిక హమాలీ కార్మికుల కడుపు కొడుతూ బీహార్ వలస కార్మికులతో పనులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది మంది బీహార్ వలస కార్మికులను రప్పించి అరకొర వేతనాలు చెల్లిస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటున్నగోదాం యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాధ్యులు మోహన్, ఉపాధ్యక్షులు కొమ్ము మధు, కరీంనగర్ రైల్వే హమాలి అధ్యక్షులు కాశెట్టి లచ్చన్న, రమేష్, పెద్దపల్లి జిఎంఆర్ గోదాం చిప్ప రాజు, పెద్దపల్లి ఏఎంసి భూత గడ్డ గట్టయ్య, పెద్దపల్లి రైల్వే హమాలి తోకల సతీష్, శ్రీశైలం, రాజు, భారత నాస్తిక సంఘం అధ్యక్షులు జీడి సారయ్య, సౌత్ సెంట్రల్ రైల్వే కార్మిక అధ్యక్షులు యాదవ రెడ్డి, భరత్ , పోలు రాజశేఖర్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు హరిబాబు, వరంగల్ అధ్యక్షులు యాకన్న, రాజన్న సిరిసిల్ల, జిల్లా జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో హమాలి కార్మికులు పాల్గొన్నారు...



# వాణిజ్య పనుల శాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్–గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**



**హుజురాబాద్, అక్టోబర్ 21, ప్రజాజ్యోతి**

తెలంగాణరాష్ట్రవాణిజ్యపనులశాఖలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్, ఎసిటిఓ లకు సంబంధించిన సమస్యలు ఎక్కడి వేసిన గొంగళి అక్కడనే పడి ఉన్నట్టు పరిస్థితి వాణిజ్య పనుల శాఖలో కొనసాగుతుందని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్–గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ వరకు 6 సంవత్సరాల నుండి బదిలీలు లేక ఉద్యోగులు ఇబ్బందుల పాలు అవుతున్నారన్నారు. చాలా మంది 317 జీవో చేయబట్టి ఎంతో మంది ఉద్యోగులు మానసికంగా కుమిలిపోతున్నారన్నారు. సుమారు ఎనిమది సంవత్సరాల క్రితం 2017 సంవత్సరంలో వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసిటిఓ లకు గజిటెడ్ హోదా కల్పించాలని అప్పుటి నుండి ఇప్పటి వరకు టిసిటిఎన్జీవోస్ సంఘం పక్షాన ఎన్నో రిప్రజెంటేషన్లు ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కాకుండా అలాగనే పెండింగ్లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఏసిటిఓ లకు గెజిటెడ్ హోదా అమలై నాలుగు సంవత్సరాలు అవుతుందన్నారు. జీవోఎంఎస్ 212 ద్వారా ఆంధ్రప్రదేశ్ లో పని చేస్తున్న ఏసీటీఓ గజిటెడ్ హోదా అమలైంది వారి కంటే ముందు తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏసీటీవో లకు గజిటెడ్ హోదా కల్పించాలని 2017 సంవత్సరంలో తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో సంఘం పక్షాన రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగిందన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఏసిటిఓ గెజిటెడ్ హోదా రాకపోవడం వలన ఈ వాణిజ్య పనుల శాఖలో పని చేస్తున్న ఏసీటీవోలు మానసికంగా కుమిలిపోతున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ సి టి ఓ లకు గెజిటెడ్ హోదా ఇవ్వాలని మొట్టమొదటి తెలంగాణ రాష్ట్రంలో పిఆర్సి కమిషన్ రికమండేషన్ చేసింది తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి ఏసిటిఓ లకు గ్రూప్ టు కింద వస్తారు కనుక గ్రూప్ లో ఉన్న అధికారులందరూ ఆయా శాఖలో గజిటెడ్ హోదాలో కొనసాగుతున్నారు. కనుక వాణిజ్యపనుల శాఖలో పని చేస్తున్న ఏసీటీవో లకు కూడా గజిటెడ్ హోదా వెంటనే కల్పించండని లేఖ రాయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ కూడా వాణిజ్య పనుల శాఖలో పని చేస్తున్న ఎసిటిఓ లకు గజిటెడ్ హోదా కల్పించిన మాత్రాన ప్రభుత్వ ఖజానాపై ఎటువంటి భారం పడదని తెలియజేశారన్నారు. జేఏడి కూడా వాణిజ్య పనుల శాఖలో పని చేస్తున్న ఏ సి టి ఓ లకు గజిటెడ్ హోదా ఇవ్వచ్చని సిఫార్సు చేయటం జరిగిందన్నారు. తదుపరి తెలంగాణ రాష్ట్రంలో 2వ పిఆర్సి కమిషన్కు లేఖ రాయగా కమిషన్ సమాధానం ఇస్తూ గతంలోనే మొదటి పిఆర్సి చేసింది కనుక మీరు వెంటనే దీనిని అమలు చేయండని తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ, ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ లేఖ ద్వారా తెలియజేయడం జరిగింది. ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ, వాణిజ్య పనుల శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ రజ్వి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీకి ఫైల్ పంపించగా అక్కడి నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారి వద్ద ఫైల్ పెండింగ్లో ఉందన్నారు. వెంటనే వాణిజ్య పనుల శాఖలో పనిచేయుచున్న 500 పైగా ఎసిటిఓ లకు గెజిటెడ్ హోదా వెంటనే కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండ సురేఖతో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ తో పాటు మజ్లిస్ పార్టీ శాసనసభ్యులు ఆరుగురు ఎమ్మెల్సీలు, ఇద్దరు బిజెపి పార్టీ శాసనసభ్యులు, అయిదుగురు కాంగ్రెస్ ఐ పార్టీ శాసనసభ్యులు, 14 మంది సీపీఐ శాసన పక్ష నాయకుడు, బి ఆర్ ఎస్ పార్టీ శాసనసభ్యులు, ముగ్గురు ఇంత మంది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖలు రాయటం జరిగిందన్నారు. అయినప్పటికీ ఇప్పటి వరకు వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఎ సి టి ఓ లకు గె జిటెడ్ హోదా రాకపోవడం చాలా బాధకరమైన విషయం అన్నారు. ఇదే విషయంపై తెలంగాణ శాసనసభలో మజిలీస్ పార్టీ శాసన పక్ష నాయకుడు అక్బరుద్దీన్ ఓవైసీ మూడుసార్లు శాసనసభలో ఏ సి టి ఓ లకు గజిటెడ్ హోదా ఇచ్చినచో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖపై ఒక్క పైసా భారం కూడా పడదని అయన ప్రభుత్వం దృష్టికి ఇప్పటి వరకు ఈ సమస్య పరిష్కారం కాకపోవటం వలన వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న ఏ సి టి ఓ లు ఆందోళన కార్యక్రమం చేపట్టడానికి, నల్ల బ్యాడ్జిల నిరసన, మధ్యాహ్నం లంచ్ సమయములో జాయింట్ కమిషనర్ కార్యాలయాల ఎదుట నిరసన తెలియజేయడం జరుగుతుందన్నారు. ఏ సి టి ఓ లకు వెంటనే గె జిటెడ్ హోదా ప్రభుత్వం కల్పించాలని నినాదాలు చేయడం. అప్పటి వరకు సమస్య పరిష్కారం రాకుంటే ఒకరోజు రిలే నిరాహార దీక్ష తెలంగాణ రాష్ట్రం అంతట చేపట్టడానికి కూడా వెనుకడుగు వేసేది లేదని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఉద్యోగులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగ విరమణ పొందనున్న అధికారికి ఆత్మీయ సన్మానం



రామగిరి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):

ఈనెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పోరేట్ సర్వే విభాగం జనరల్ మేనేజర్ ఎం.డి.జైనుల్లాబుద్దీన్ ని సోమవారం రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి జీఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎం.డి.జైనుల్లాబుద్దీన్ సింగరేణి సంస్థలో సుమారు 35 సంవత్సరాల పాటు వివిధ హోదాలలో, వివిధ గనులు, విభాగాలలో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఎన్నో సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజీఎం లు జి.రఘుపతి, బి.సత్య నారాయణ, ఫైనాన్స్ ఎ.జి.ఎం పి.శ్రీనివాసులు, ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య, ప్రాజెక్ట్ అధికారి ఎన్.రమేష్ అధికారులు కె.చంద్ర శేఖర్, పి.రాజా రెడ్డి, డి.జనార్ధనరెడ్డి, బి.వి.సత్యనారాయణ, కళ్యాణ్ చక్రవర్తి, రాజేంద్ర ప్రసాద్, గుర్రం శ్రీహరి, శ్యామల, రాజేశ్వరి, కళ్యాణ్, ఇతర విభాగాధిపతులు, సర్వే విభాగం అధికారులు పాల్గొన్నారు.

## నూతన విసి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన సుప్మా కార్యవర్గం



ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

సోమవారం శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య ఉమేష్ కుమార్ ను శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్య అసోసియేషన్ (సుప్మా) తరపున కలిసి నూతన విసి.కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదా రామకృష్ణ, సుప్మా అధ్యక్షులు వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి శ్రీపాద నరేష్, ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి రవీందర్ రెడ్డి, అపూర్వ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వేణు, శివాని డిగ్రీ కళాశాల అకడమిక్ అడ్వైసర్ సతీష్, వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కృష్ణ, జగిత్యాల శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్ పాల్గొన్నారు.

## ఎస్ యూ వీసీ కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన బీసీ సంఘం నాయకులు

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:



కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం వీసీగా బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిని ప్రభుత్వం నియమించడం పట్ల బీసీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడు తూ, ఇటీవల ప్రభుత్వం తొమ్మిది వర్సిటీలకు వీసీలను నియమించింది. కరీంనగర్ శాతవాహన ఉపకులపతిగా ఉమేష్ కుమార్ సోమవారం భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శాతవాహన యూనివర్సిటీలో విద్యార్థులకు నూతన కోర్సులను ప్రవేశ పెట్టాలని అలాగే యూనివర్సిటీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బలహీన వర్గాల నుంచి వచ్చిన వ్యక్తిని నియమించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారికి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసిపెద్ది శ్రీధర్ రాజు, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్, సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ మియాపురం రవీంద్ర చారి, బీసీ యువజన సంఘం నగర అధ్యక్షులు అనుమాస నితిన్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, బీసీ సంఘం నాయకులు కలిసి శాలువా కప్పి పూల బొకేతో సన్మానించారు.

## జాతీయ విద్యా విధానం అమలు చేయాలని ఆలోచన విరమించుకోవాలి

★రాష్ట్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేయాలి

★ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి మామిడిపల్లి హేమంత్

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:



రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం-2020 అమలు చేసే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించకొని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో నూతన జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి మామిడిపల్లి హేమంత్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధాన అమలు ఆలోచన విరమించాలని డిమాండ్ చేస్తూ జిల్లా ఆడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హేమంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు ద్వారానే యూజిసి నిధులు వస్తాయని ప్రభుత్వం ఆలోచనచేస్తుంది. కానీ నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. యూనివర్శిటీలను మూడు, నాలుగు. రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుంది ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలే కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యా విధానం అమలు చేస్తారు నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యావిధానంలో ఎక్కడకూడా ఉచిత విద్య అనేపదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్టేనని పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం, సెక్యులర్ పదాలను, డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి దాని స్థానంలో బ్రిటిష్ ముష్కరులకు తొత్తగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్, హెడ్వార్గ్, వీర సావర్కర్ మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దేశ చరిత్రను, తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరించడంలో బిజెపి ముందుందని అన్నారు. విభిన్న జాతులు కలిగిన వారు భారతదేశంలో ఉన్నారని, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్సహించే బిజెపి భారత దేశ చరిత్రను వక్రీకరిస్తున్నది తక్షణమే రాష్ట్రంలో జాతీయ నూతన విద్యా విధాన అమలు ఆలోచన ఉపసంహరించుకోవాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఏకంచేసి ఉద్యమిస్తామని హేమంత్ హెచ్చరించారు. ఈ వినతిపత్ర కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకుడు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# రాశి స్వీప్ట్ పత్తి పంట పై రైతులకు క్షేత్ర ప్రదర్శన

### గులాబీ రంగు పురుగు తట్టుకునే రకం

### తక్కువ రోజుల్లో పంట దిగుబడి

జమ్మికుంట, అక్టోబర్21(ప్రజాజ్యోతి):

వ్యవసాయ రంగంలో రైతులకు తక్కువ రోజుల్లో అధిక దిగుబడినిచ్చి రైతును రారాజు ను చేసే పత్తి పంట రాశి సీడ్స్ వారి స్వీప్ట్ రకం అని రాశి కంపెనీ ఆర్ బి ఎం ప్రదీప్, టి ఎస్ ఎం వెంకటరమణారెడ్డి రైతులకు తెలిపారు.. ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామంలో మర్రి రాజిరెడ్డి అనే రైతు రాశి సీడ్స్ వారు నూతనంగా ప్రవేశపెట్టిన రాశి స్వీప్ట్ విత్తనం పత్తి పంట సాగు చేయగా అధిక దిగుబడి సాధిస్తున్న పత్తి పంట పై రైతులకు క్షేత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా రాశి కంపెనీ ఆర్ బి ఎం ప్రదీప్ టి ఎస్ ఎం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన రాశి స్వీప్ట్ రకం తక్కువ రోజుల్లో పంట చేతికి వస్తుందని, ఆకు సైజు చిన్నగా ఉండడం వలన అధిక వర్షాలు పడిన కాయ కుళ్ళిపోకుండా ఉంటుందని, ఆకుపై ముల్లు ఉండడం వలన తెల్ల దోమ, పచ్చ దోమ ను సమర్థవంతంగా తట్టుకుంటుందని దీనితో రైతుకు మందుల ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుందని



అన్నారు.. అదేవిధంగా ముందు క్రాపు రావడం వలన నవంబర్, డిసెంబర్ లో వచ్చే గులాబీ రంగు పురుగును తప్పించుకుంటుంది.. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వాతావరణ మార్పులకు తట్టుకొని అధిక దిగుబడిని పొందాలనుకుంటే రాశి స్వీప్ట్ రకాన్ని పెట్టుకొని రైతులు అధిక దిగుబడి పొందాలని కంపెనీ ప్రతినిధి రైతులకు



సూచించారు. అనంతరం రైతు మర్రి రాజిరెడ్డి ని కంపెనీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న రైతులు సుమారు 350 మంది పాల్గొన్నారు..

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర..



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

రైతులు తమ పంటను తక్కువ ధరకు దళారులకు విక్రయించి నష్టపోకుండా.. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలుకేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, టీ సేర్ప్ ఆధ్వర్యంలో గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో,డీసీఎంఎస్ ఆధ్వర్యంలో గునుకుల కొండాపూర్ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్.. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ప్రారంభించారు.కలెక్టర్ మాట్లాడుతూకొనుగోలుకేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే కవంపల్లి సత్యం మాట్లాడుతూ.. రైతులు తమ పంటను ఆరబెట్టుకొని.. తప్ప, తాలులేకుండాకొనుగోలుకేంద్రాలకు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ అజయ్ కుమార్, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో కిరణ్, అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ప్రత్యేక యాప్..

★ఎమ్మెల్సీగా ఆశీర్వదిస్తే... సేవకుడిలా పనిచేస్తా..

★నిరుద్యోగ సమస్యలపై నిరంతరం పోరాడుతా..

★వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తా..

★నవంబర్ 6లోపు ప్రతి పట్టభద్రుడు విధిగా ఓటు నమోదు చేసుకోవాలి

★లక్షెట్టిపెట్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం






**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

రానున్నపట్టభద్రుల ఎన్నికల్లో తనను ఎమెల్సీగా ఆశీర్వదించి గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని వెల్లడించారు.సోమవారం లక్షెట్టిపేట్ లోని పలు ప్రభుత్వ ప్రైవేటు హై స్కూల్,జూనియర్, డిగ్రీ , కేజీబీవీ ,ఆదర్శ పాఠశాలలతో పాటు బార్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు.అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి నాలుగు జిల్లాల వ్యాప్తంగా నిరుదోగులకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు ఏర్పాటు చేస్తానని అన్నారు..రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని అన్నారు... విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు.స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ద్వారా నిరుద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించి వారు సులువుగా ప్రయివేట్, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా అందులో శిక్షణ ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు డిగ్రీ ,పీజీ కళాశాలలో పెండింగ్ లో ఉన్నస్కాలర్షిప్ , ఫీజు రియంబర్స్ మెంటు బకాయిలను విడుదలకు కృషి చేస్తానని అన్నారు.ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలను ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేయిస్తానని వెల్లడించారు.ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలుకు కృషి చేస్తానన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, ప్రతి ఏడాది ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చేలా కృషి చేస్తానని అన్నారు.గతంలో ఎమ్మెల్సీ పదవిని రాజకీయాల కోసమే వాడుకున్నారని అన్నారు.ఎమెల్సీగా ఆశీర్వదిస్తే సేవకుడిగా పని చేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని వెల్లడించారు. మోడల్ స్కూల్ టీచర్స్ఎదుర్కొంటున్నసమస్యలపరిష్కారానికికృషిచేస్తానని అన్నారు.పోటీపరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులు గ్రంథాలయాలకు వెళ్లి అందరూ చదువుకోలేరు కాబట్టి వారి సౌకర్యార్థం ప్రత్యేక యాప్ ను రూపొందిస్తున్నామని వెల్లడించారు.ఈ యాప్ లో దేశంలోని అన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే స్టడీ మెటీరియల్స్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# నల్ల బ్యాడ్జీలతో ఎల్ఐసి ఏజెంట్ల శాంతియుత నిరసన

**జమ్మికుంట, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి):**

ఆల్ ఇండియా లియాఫీ-1964 పిలుపుమేరకు ఆఫీసు పనులకు, పాలసీదారుల సేవలకు ఆటంకం కలగకుండా జమ్మికుంట ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయం ముందు సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండు గంటల వరకు ఎల్ఐసి ఏజెంట్లు నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు.1-10-2024నుండి ప్రవేశపెట్టిన కొత్త పాలసీలకు పూర్వం ఇచ్చే కమిషన్ కొనసాగించాలి. పాలసీదారులకు బోనస్ పెంచాలి. లక్ష ఎస్ఏ పాలసీలను పునరుద్ధరించాలి. పాలసీలపై



ప్రీమియం తగ్గించాలి. ఈ డిమాండ్లపై ఎల్ఐసి ఏజెంట్లు శాంతియుతంగా నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్లు ఎం సంపత్ రావు, ఎగ్గేటి కుమారస్వామి, కొండ తిరుపతి, సమ్మయ్య, ఎం రాంబాబు, సిహెచ్ శ్రీమన్నారాయణ, పి రాజు, రాజశేఖరం, శ్రీనివాస్, తిరుపతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓసి-5 ను సందర్శించిన కార్పొరేట్ క్వాలిటి జిఎం



**గోదావరిఖని, అక్టోబర్ 21(ప్రజాజ్యోతి)**

సింగరేణి కార్పొరేట్ క్వాలిటీ జిఎం అయినాల రవికుమార్ సోమవారం ఓసిపి5నుసందర్శించారు.ఓ.సి 5లోనిక్వారీ,ఫీడర్స్,సిఎస్పితదితరపనిస్థలాలను పర్యవేక్షించారు.బొగ్గు నాణ్యత ప్రమాణాలను పెంచే దిశగా అధికారులకు తగిన సలహాలు,సూచనలు అంద చేశారు.రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ క్వాలిటీ జిఎం బైద్య,ఆర్జి1 జిఎం డీ.లలిత్ కుమార్,క్వాలిటీ డీజీఎం సాయి ప్రసాద్,ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్,ఎస్ ఓ ఎమ్ డి.రమేష్ బాబు,అఫీషియటింగ్ మేనేజర్ పొనుగోటి శ్రీనివాస్,సర్వేయర్ చంద్రమౌళి,అడిషనల్ మేనేజర్ క్వాలిటీ రవి,ఆఫ్ లోడింగ్ ఇంచార్జ్ గంధం రాములు పాల్గొన్నారు.

## విలాసాగర్ లో ఇంటింటికి బిజెపి సభ్యత్వం



**జమ్మికుంట, అక్టోబర్ 21( ప్రజాజ్యోతి ):**

దేశ వ్యాప్తంగా బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తున్నదని జమ్మికుంట మాజీ జడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ పేర్కొన్నారు..జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో బిజెపి నాయకులు ఇంటింటికీ తిరిగి ఆన్ లైన్ లో బూత్ అధ్యక్షుడు లింగమూర్తి ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వాలను నమోదు చేశారు.. జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి ప్రజలు బిజెపి సభ్యత్వాన్ని స్వచ్ఛదంగా తీసకుంటున్నారు అని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి బ్రహ్మరథం పడుతారని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, సభ్యత్వ మండల కోఆర్డినేటర్ ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్, దేవులపల్లి నవీన్, ఎంగిలి ప్రభాకర్, ముంజల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో యువత జీవితాలు నాశనం

### ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన.


### జమ్మికుంట ఎక్సైజ్ ఎస్ఐ సౌమ్య

**జమ్మికుంట, అక్టోబర్21(ప్రజాజ్యోతి):** మాదక ద్రవ్యాలతో యువత జీవితాలు నాశనమవుతాయని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జమ్మికుంట ఎక్సైజ్ ఎస్ఐ సౌమ్య అన్నారు.. సోమవారం ఇల్లందకుంట మండలంలోని టేకుర్తి తెలంగాణ మోడల్ స్కూల్ లో జమ్మికుంట ఎక్సైజ్ శాఖ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహనే సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట ఎక్సైజ్ ఎస్సై సౌమ్య హాజరై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్ నాశనంచేసుకోవద్దని కోరారు.మాదకద్రవ్యాలు వల్ల యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. మద్యం, గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ వల్ల కలిగేటువంటి అనర్థాలు ఇబ్బందుల గురించి విద్యార్థుల కు వివరించారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐలయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళా అభ్యున్నతికి పాటుపడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు



*సుల్తానాబాద్, అక్టోబర్ 21, ప్రజా జ్యోతి*

సుల్తానాబాద్ మండల ప్రజా పరిషత్ కాంప్లెక్స్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను సోమవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు.చింతకుంట విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో కృషి చేస్తున్నదని అన్నారు. ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు వంటి పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు.మహిళా శక్తి క్యాంటీన్లద్వారా మహిళ గ్రామ సంఘాలు లాభాల బాటలో పయనిస్తాయని, తద్వారా ఆయా సంఘాల సభ్యులకు మేలు జరుగుతుందన్నారు. ఐకేపీ ద్వారా విరివిగా మహిళా సంఘాలకు తక్కువ వడ్డీకి రుణాలు అందజేస్తున్నట్లు చెప్పారు. గత 10 సంవత్సరాల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిచ్చిందన్నారు. మహిళా సంఘాలను నిర్వీర్యం చేసిందన్నారు. పేదల, మహిళల పక్షపాతిగా గౌరవ సీఎం రేవంత్ రెడ్డి గారు మహిళల కోసం మరిన్ని పథకాలు తీసుకురావడానికి ఆలోచనలు చేస్తున్నారని చెప్పారు. రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రతి గ్రామంలో దాదాపు 70 శాతం మంది రైతులకు పైగా రుణమాఫీ జరిగిందన్నారు. మిగతా వారికి మరో నెల రోజుల్లో మాఫీ ప్రక్రియ పూర్తి అవుతుందని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు తెలిపారు. గతంలో ధాన్యం కొనుగోలు సెంటర్లలో వడ్ల కటింగ్ తో రైతులు దారుణంగా మోసపోయి నష్టపోయారని చెప్పారు. అలాంటి పరిస్థితి లేకుండా తాను ఎమ్మెల్యే అయినప్పటి నుండి రైతులకు ఎంతో మేలు చేస్తున్నట్టు చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నట్టు తెలిపారు. పేదల కే ప్రాధాన్యత ఇచ్చి ఇల్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే ఇన్ని సంక్షేమ పథకాలు చేపట్టినప్పటికీ, పదేళ్లపాటు అవినీతిలో కూరుకుపోయి ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్ పార్టీ నేతలు సిగ్గు లేకుండా ధర్నాలు చేస్తున్నారని ఎమ్మెల్యే గారు మండిపడ్డారు. ప్రజల్లో ఆ పార్టీ ఉనికి లేకుండా పోతున్న క్రమంలో అబద్ధాలను ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ నేతలు ఆందోళనలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, ఎంపీడీవో దివ్య దర్శన్ పట్టణ కౌన్సిలర్లు,ఐకెపి బిపిఎం రజని, ఏపీఎం లు శ్రీనివాస్, గీత,మినుపల ప్రకాష్ రావు,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ గారు,చిలుక సతీష్ గారు,మండల సమైక్య అధ్యక్షురాల్లు కళ్యాణి, శారద, కౌన్సిలర్లు, తొగర్రాయి గ్రామ ప్రగతి మహిళా సంఘం సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## చిన్న కల్వలలో న్యాయ విజ్ఞాన సదస్సు



*సుల్తానాబాద్ , అక్టోబర్ 21, ప్రజా జ్యోతి*

మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని చిన్నకల్వల గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ ప్రతి మారుమూల గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలని, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కుటుంబ తగాదాలు, ఆస్తి తగాదాలు కు సంబంధించి సుల్తానాబాద్ కోర్టులో న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించినట్లయితే తగు న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. వరకట్నానికి అరికట్టాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు ఆలూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఎరుకొండ రమేష్, గ్రామ కార్యదర్శి రణధీర్ లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన సుభాన్

**– కామన్పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్**



*రామగిరి, అక్టోబర్ 21, ప్రజాజ్యోతి*

విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన మహనీయుడు అబ్దుల్ సుభాన్ అని కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. విధి నిర్వహణలో భాగంగా ఎన్నికల సమయంలో తాడిచెర్ల మండలం కొయ్యూరు మండలంలో 1993 జూన్ 14 ఎడ్లపల్లి వైపు ట్రాక్టర్ పై వెళుతుండగా నక్సల్స్ పేల్చిన బాంబ్ బ్లాస్టింగ్ లో అబ్దుల్ సుభాన్ అసువులు బాసాడు. సోమవారం పోలీస్ అమరవీరుల దినోత్సవం లో భాగంగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ముందు గల దివంగత ఎస్సై ఎం.ఏ సుభాన్ విగ్రహానికి కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ తో పాటు ఏ.ఎస్.ఐ బాలాజీ నాయక్, పోలీస్ సిబ్బంది అలాగే అమరవీరుడు సుభాన్ కుటుంబ సభ్యులు ఇర్ఫాన్, అంజుమ్, అర్షియా, అఫ్రా లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ ఉమేష్ కుమార్

*ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో:*



సోమవారం కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ (విసి) గా ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించి, విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అ న్ని రంగాల్లో శాతవాహన యూనివర్సిటీనీ, రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు.కొత్త కోర్సులు తీసుకువస్తానని చెప్పారు.ఇంజనీరింగ్,బీఈడీ కళాశాల ఏర్పాటు కోసం ప్రభుత్వంతో మాట్లాడుతానని అన్నారు.యునివర్సిటీ నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతానని తెలిపారు.

# పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం

**వ్యవస్థలు సాఫీగా నడవడంలో రక్షకభటుల పాత్ర కీలకం**

**పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలి**

**వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం**

**రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్**



*గోదావరిఖని, అక్టోబర్ 21, ప్రజాజ్యోతి*

పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని, అన్ని వ్యవస్థలు సాఫీగా నడవడంలో పోలీసులది కీలకపాత్ర అని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం రామగుండం కమిషనరేట్ లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్,మంచిర్యాల కలెక్టర్ దీపక్, పెద్దపల్లి డీసీపీ చేతన హాజరై పోలిస్ గౌరవందనం స్వీకరించారు.వివిధ సంఘటనలో ఉగ్రవాదులు,అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన 214 మంది పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు గుర్తు చేశారు.అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చం ఉంచి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల దినోత్సవం నిర్వహించుకోవడం వెనుక సైనికుల వీరోచిత పోరాటం, మహోన్నత చరిత్ర దాగుందన్నారు.1959 అక్టోబరు 21న భారత్–చైనా సరిహద్దు సియాచిన్ ప్రాంతంలోని భూభాగాన్ని ఆక్రమించేందుకు చైనా రక్షణ బలగాలు యత్నించాయన్నారు.ఆ సమయంలో డీఎస్పీ కరమ్ సింగ్ ఆధ్వర్యంలో విపరీతమైన చలిలో 10 మంది సీఆర్‌పిఎఫ్ జవాన్లు అక్కడ విధులు నిర్వహించారని, అక్సాయ్ చిన్ ప్రాంతంలోని హాట్ స్ప్రింగ్ వద్ద జరిగిన పోరాటంలో పది మంది సీ ఆర్ పి ఎఫ్ జవాన్లు అమరులయ్యారని వాపోయారు. దేశ రక్షణ కోసం చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి ప్రాణాలు వదలడం చిరస్మరణీయమన్నారు.1960 జనవరి 9న అన్ని రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు సమావేశమై అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించాలని తీర్మానించినట్లు వెల్లడించారు.అమరవీరుల రక్తం పారిన ఆ ప్రదేశాన్ని పవిత్ర స్థలంగా భావించి ఏటా అన్ని రాష్ట్రాల పోలీసులు సందర్శించి నివాళులర్పిస్తున్నారని పోలీస్ బాస్ చెప్పారు.అప్పటి నుంచి ప్రతి సంవత్సరం అక్టోబరు 21న పోలీసు అమరవీరుల దినోత్సవంగా జరుపుకోవడం,అమర పోలీసుల వీరల త్యాగాన్ని స్మరించుకొని వారి కుటుంబాలకు సానుభూతి ప్రకటించడం,సహకారాన్ని అందించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మావోయిస్టులు, అసాంఘిక శక్తులతో జరిగే పోరులో అమరులైన పోలీసుల త్యాగాలు అజరామరమన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో సంఘ విద్రోహక శక్తులకు వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలను పణంగా పెట్టారని, పోలీస్ అమరవీరుల త్యాగలు మరువలేనివని,ప్రజల,దేశ రక్షణలో ప్రాణం కన్నా విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు.వారి త్యాగాలను స్మరించుకునేందుకే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నామని, శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తాంమని హామీ ఇచ్చారు. పది రోజుల పాటు పోలీసుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా త్యాగమూర్తుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు,సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సాధ్యమైనంత తొందరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అమరుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఎప్పుడు ఎలాంటి ఇబ్బంది వచ్చినా తమను సంప్రదించాలని కోరారు.అనంతరం అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు.కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి. కృష్ణ,మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు,రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి,ఏసీపీ ఏఆర్ ప్రతాప్, సుందర్ రావు, సీఐ లు, ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, రిజర్వడ్ ఇన్స్పెక్టర్స్,రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం , ఎఐ అశోక్ కుమార్, ఎఆర్ , సివిల్, వివిధ వింగ్స్, సీపీఓ సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

## చిన్నకల్వల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**సుల్తానాబాద్ , అక్టోబర్ 21, ప్రజాజ్యోతి**

ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూధాన్యంకొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్ల , దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ ప్రాంతంలో వరి కోతలు ముందుగా జరిగే నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభించి సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులు ,ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని , టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సన్న రకం దాన్యంనాణ్యతవివరాలనువ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరిస్తారని అన్నారు. ఏ.ఈ.ఓ టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ పరిశీలించి కాంట పెట్టాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర , రైతులుతీసుకురావాల్సినడాక్యుమెంట్లు మొదల వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు.కోనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హామాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసి ట్రాక్ షీట్ జనరేట్ చేయాలని,రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు అవసరం మేర పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, సీఈవో రమేష్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కట్నం కోసం భార్యను వేధించిన భర్తకు ఏడాదిన్నర జైలు శిక్షతో పాటు రూ.10,000/- జరిమానా



**ముస్తాబాద్, అక్టోబర్ 21, ప్రజాజ్యోతి**

అదనపు కట్నం కోసం భార్యను వేదించిన భర్తకు ఏడాదిన్నర జైలు శిక్షతో పాటురూ. 10000/-రూలజరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు ముస్తాబద్ ఎస్.ఐ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ దోమకొండ మండలం తుల్జాపూర్ గ్రామానికి చెందిన సుంకరి రాజు కు ముస్తాబద్ మండలం గూడెం గ్రామనికి చెందిన మేఘమాల తో 2010 సంవత్సరంలో వివాహం జరిగింది.వీరికి ఒక అబ్బాయి సంతానం కలుగగా,కొన్నేళ్ల తర్వాత అదనపు కట్నం తీసుకురావాలని భార్యను వేదింపులకు గురిచేసేవాడు.వేధింపులు భరించలేక 2015 సంవత్సరంలో ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో సుంకరి రాజు పై ఫిర్యాదు చేసింది.పోలీసులు సుంకరి రాజు పై కేసు నమోదు చేసి కోర్టులో అప్పటి ఎస్ఐ మారుతి చార్జిషీట్ దాఖలు చేశారని,ప్రాసిక్యుషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదించగా ముస్తాబాద్ ఎస్.ఐ. గణేశ్,సీఎంస్ ఎస్.ఐ.రవీందర్ నాయుడు,కోర్టు కానిస్టేబుల్ దేవేందర్ ఏడుగురు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు.నిందుతుడు సుంకరి రాజు పై నేరం రుజువు చేయడంతో న్యాయమూర్తి ప్రవీణ్ ఏడాదిన్నర జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు ఎస్.ఐ గణేష్ ప్రకటనలో తెలిపారు.

# ఆసుపత్రి బాత్రూంలో ఆడ శిశువు మృతదేహం పై అధికారుల విచారణ



**హుజురాబాద్, అక్టోబర్ 21, ప్రజాజ్యోతి**

హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి బాత్రూంలో ఆడ శిశువు మృతదేహం లభ్యమైన విషయమై అధికారులు సోమవారం ఆస్పత్రిలో విచారణ చేపట్టారు. గత రెండు రోజుల క్రితం ఎమర్జెన్సీ వార్డులోని బాత్రూంలో ఎనిమిది నెలల ఆడ శిశువు మృతి చెంది లభ్యమైన విషయం తెలిసిందే. ఈ మేరకు విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బందిని విచారించారు. ఒక్కొక్కరిగా ఆ రోజు జరిగిన సంఘటన పై వివరణ తీసుకున్నారు.ఆస్పత్రిలో ఏం జరుగుతుందో తెలియకుండా అజాగ్రత్తగా ఉండడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు మునుముందు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిసింది. ఈ విచారణలో ఆర్డీవో రమేష్ బాబు, జెడ్పీ డిప్యూటీ సీఈవో పవన్ కుమార్, జమ్మికుంట, హుజురాబాద్ తాహాశీల్దార్ లు పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్ లో కరీంనగర్ కు కాంస్యం పథకం



**కరీంనగర్ క్రైం, అక్టోబర్ 21,ప్రజాజ్యోతి,**

తెలంగాణ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీటిలో కరీంనగర్ పోలీస్ శాఖకు కాంస్య పథకం దక్కింది. రాష్ట్రము ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో పోలీసు డ్యూటీ మీట్ ఏర్పాటు చేశారు.జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన డ్యూటీ మీటిలో పథకాలు పొందిన పోలీసులకు రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ హైదరాబాదులో నిర్వహించారు.దీనిలో భాగంగా ఫోటోగ్రఫీ విభాగంలో కరీంనగర్ సిఐడి కానిస్టేబుల్ కాసుల శ్రీనివాస్ కు కాంస్య పథకం దక్కింది .దీనితోపాటు ఆలిండియా పోలీస్ డ్యూటీ మీటుకు శ్రీనివాస్ ఎంపికయ్యారు.వచ్చే నెలలో జార్ఖండ్ రాష్ట్రంలో నిర్వహించే ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్ లో శ్రీనివాస్ పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయిలో కాంస్య పథకం పొందిన శ్రీనివాస్ కు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఐ జి అవినాష్ మహంతి కాంస్య పథకం అందజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లోద్దు...

## ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్, అక్టోబర్ 21, ప్రజాజ్యోతి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ హయాంలో చెట్లకు పుట్టలకు రోడ్లకు రైతుబంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన చరిత్ర మీది బిఆర్ఎస్ పార్టీ దని,కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కలెక్టర్ల ఆధ్వర్యంలో రైతులతో చర్చించి రైతుబంధు నిజమైన అర్హులకు ఇస్తే బాగుంటుందని అది ఎలా ఎన్ని ఎకరాలకు ఇవ్వాలో రైతుల యొక్క అభిప్రాయాలు తీసుకొని ప్రజా ప్రభుత్వంలో వారిని భాగస్వామ్యం చేస్తాము అన్నారు.గత పది సంవత్సరాలలో ఏ ఒక్కనాడు అయినా ఒక్క రైతుతో చర్చించారా రైతులను గుర్తించారా అని ఎద్దేవా చేశారు.మా ప్రజా ప్రభుత్వంపై పసలేని అనవసరమైన ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూడొద్దని రైతులకు న్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చాల్లోద్దని అని హితవు పలికారు.రైతన్నలారా ప్రజలారా బూటకపు బీఆర్ఎస్ పూటకో మాటను నమ్మి మోసపోకండని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను ఆదుకుంటుందని అందరికీ న్యాయం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి,డైరెక్టర్ రాగం కుమార్,బిసి సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్,మద్దికుంట,చీకోడు గ్రామ శాఖ అధ్యక్షులు దొనుకుల కొండయ్య,కొప్పు రమేష్,యూత్ కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు రంజాన్ నరేష్,తాళ్ల విజయ్ రెడ్డి,ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి మిడిదొడ్డి భాను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఐపిఎస్ పాఠశాల విద్యార్థినీలు

**సుల్తానాబాద్,అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి ):**




సుల్తానాబాద్ లోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థినీలు ఎస్ శ్వేత శ్రీ, డి ప్రియదర్శిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ తెలిపారు. ఆదివారం 20వ తేదీన కరీంనగర్ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సెలక్షన్లో 18 సంవత్సరాల బాలికల విభాగంలో ఎస్ శ్వేత శ్రీ,ఎస్ జి ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో 14 సంవత్సరాల బాలికల విభాగంలో జరిగిన ఫుట్బాల్ సెలక్షన్లో డి.ప్రియదర్శిని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థినిలను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని, క్రీడలకు నిలయంగా ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఉంటుందని, చదువుతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, క్రీడల వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని, క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఇక్బాల్, సత్యం, శివ ,సతీష్ పాల్గొన్నారు.

## కమాన్ పూర్ విద్యుత్ ఏఈగా అశోక్



**రామగిరి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి ):**

కమాన్ పూర్ మండల ఎన్పీడీసీఎల్ సబ్స్టేషన్ ఏఈగా నాల అశోక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతోపాటు సబ్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్, లైన్ ఇన్స్పెక్టర్ ఓ.సత్యనారాయణ రావు సైతం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రాజేంద్ర కుమార్ పోత్క పల్లికి బదిలీ కాగా ఆయన స్థానంలో జూలపల్లి మండలం నుండి అశోక్ కమాన్ పూర్ కు బదిలీపై వచ్చారు. అలాగే ఎస్ఈ గా పనిచేసిన ఇరువురాళ్ల రవి వర్మ గోదావరిఖనికి బదిలీ కాగా ఆయన స్థానంలో పెద్దపల్లి ఎస్ఈ కార్యాలయం నుండి శ్రావణ్ కుమార్ బదిలీపై వచ్చారు. అలాగే లైన్ ఇన్స్పెక్టర్ మతిన్ ఎన్టిపిసి కు బదిలీ కాగా ఆయన స్థానంలో ఓ.సత్యనారాయణ అల్లూరు నుండి కమాన్ పూర్ వచ్చారు. మీరు ముగ్గురు సోమవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. కాగా వీరికి లైన్మెన్ ఓదెలు, నాగరాజు, శ్రీనివాస్, జలపతి, బోస్ కుల చంద్ర మౌళి, ధరంసింగ్, వెంకటస్వామిలు శాలువాతో సత్కరించి పూలబోకే అందజేశారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..

### సుందరగిరిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు



**చిగురుమామిడి, అక్టోబర్ 21, ప్రజాజ్యోతి**

ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వరి పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని తహసిల్దార్ ముద్దసాని రమేష్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ రమణారెడ్డి తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో కాజా మొయినుద్దీన్ ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. కొనుగోలు సెంటర్ కు నాణ్యమైన వడ్లను తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ఏ గ్రేడ్ వరిధాన్యం ధర 2320, సాధారణ వడ్లకు 2300, సన్న వడ్లకు 500రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నిర్వాకులకు సూచించారు. చిగురుమామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో గల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు చైర్మన్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రమ్యశ్రీ, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, ఏపీఎం మట్టేల సంపత్, సంఘం డైరెక్టర్లు అందే స్వామి, తాళ్లపల్లి తిరుపతి, చిట్టుమల్ల శ్రీనివాస్, చాడ శ్రీధర్ రెడ్డి, కూతురు రవీందర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య, పేరాల లక్ష్మి, మాచమల్ల లక్ష్మి, బండి లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ కృష్ణమాచారి, గందె సంపత్ వివిధ క్లస్టర్ల ఏఈవోలు పంచాయతీ కార్యదర్శులు రైతు సోదరులు వివిధ పార్టీ ప్రతినిధులు సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావుకు ట్రస్మా సభ్యుల మద్దతు





### ఒక్కసారి అవకాశం కల్పించండి బానిసలా పనిచేస్తా

### ఎమ్మెల్సీఅభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**సుల్తానాబాద్, అక్టోబర్ 21 ప్రజా జ్యోతి**

మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ఓటర్ నమోదులో భాగంగా సోమవారం స్థానిక సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సుల్తానాబాద్ పట్టణంలోని ట్రస్మా కరస్పాండెంట్ మిత్రులతో సమావేశం నిర్వహించి, పట్టభద్రులు ఓటు ఎలా నమోదు చేసుకోవాలో వివరించారు. ఈ సందర్భంగా యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ, సుల్తానాబాద్ పట్టణంలోని గ్రాడ్యుయేట్స్ అందరిని ఓటు నమోదు చేసుకుని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 06/11/2021 పూర్వం పాసైన, ఏదైనా డిగ్రీ కలిగి ఉన్నవారు ఎన్రోల్ చేసుకోవడానికి అవకాశం ఉందని, సుల్తానాబాద్ పట్టబద్రులు ఉద్యోగాలు చేసే, ప్రైవేట్ పాఠశాలలో కళాశాలలో పనిచేసే వారు ఎన్రోల్ చేసుకోవాలని సూచించారు. మండలంలో దాదాపు పది ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయని, పాఠశాలల్లో పని చేసే అధ్యాపకులు, వారి పూర్వ విద్యార్థులు, ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. నన్ను ఓటు వేసి గెలిపిస్తే టీచర్స్, లెక్చరర్స్ కు 10 లక్షల ఇన్సూరెన్స్ ఇప్పిస్తానని, నిరుద్యోగులకు 3000, జాబ్ కార్డ్, ఇటీవల టీఎస్ పి ఎస్ గొడవలు అన్ని విషయాల పట్ల న్యాయం చేస్తానని, కాలేజీలకు రియంబర్స్మెంట్ వచ్చేలాగా చేస్తానని సూచించారు. ప్రైవేటు ఉద్యోగుల సమస్యలే కాకుండా ప్రభుత్వ ఉద్యోగులు డాక్టర్లు అడ్వకేట్ల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రాడ్యుయేట్ల సమస్యల పరిష్కారం కొరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. దీనిలో భాగంగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయుట, వృత్తి వికాస శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయుట, పోటీ పరీక్షలకు సన్నతమవుతున్న అభ్యర్థులకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో ట్రస్మా సలహాదారులు ఆర్వి రమణారావు, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంకి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి, సెక్రటరీ బుచ్చిరెడ్డి, ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, పట్టణ అధ్యక్షులు శ్రీధర్, సంజీవరెడ్డి, ఓదేలు, మోహన్ రాజ్, శైలజ, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

## రూ.4లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**రామగిరి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి ):**

మండలంలోని ముస్త్యల గ్రామానికి చెందిన సుందిల్ల నవీన్ ఊపిరితిత్తుల వ్యాధితో భాధపడుతూ నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందేందుకు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబునీ కోరగా వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.4 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. కాగ ఇందుకు సంబంధించిన చెక్కును సోమవారం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. నాలుగు లక్షల ఎల్ఓసీ మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబుకు ఈ సందర్భంగా నవీన్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు

### గులియన్ బేరో సిండ్రోమ్ వ్యాధితో పోరాటం

### వైద్య చికిత్సకై 20లక్షలు అవసరం



**జమ్మికుంట, అక్టోబర్ 21, ప్రజాజ్యోతి**

జమ్మికుంట పట్టణానికి చెందిన తులసి రాజేందర్ - దుర్గ దంపతుల చిన్న కుమారుడైన తులసి రఘురామ్ శర్మ ఎడ్లపల్లె శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో ధూప దీప నైవేద్య అర్చకులుగా పనిచేస్తున్నారు.. గత 10రోజుల క్రితం రఘురామ్ శర్మ తీవ్ర అనారోగ్యానికి గురి కాగా హైదరాబాద్ యశోదా హాస్పటల్ వైద్యులు జీ.బీ.ఎస్ .గులియన్ బేరో సింద్రోమ్ వ్యాదిగా గుర్తించారు.. ప్రాణాపాయ స్తితిలో ఉన్న అతని వైద్య చికిత్సకై 20లక్షలు అవసరం అవుతుందని, వృత్తి రీత్యా పూజలు చేసుకొని జీవనం సాగించే తమకు అంత ఖర్చు పెట్టుకునే స్తోమత లేదని దాతల ఆర్థిక సహాయం చేస్తే తల్లిదండ్రులు తమ కుమారునికి వైద్యం చెపిస్తామని 95734 44432 తులసి రఘురామ్ శర్మ ఫోన్ పే ,గూగుల్ పే నెంబర్ కి దాతలు సహాయం చేయాలని వేడుకున్నారు.

## హాకా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..

### రైతులకు మద్దతు ధర కల్పించడమే హాకా లక్ష్యం...



**చిగురుమామిడి అక్టోబర్ 21(ప్రజాజ్యోతి )** రైతులకు మద్దతు ధర అందించడంమే లక్ష్యంగా ఇందుర్తిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హాకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు హాకా ప్రతినిధులు తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో ది హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఏ గ్రేడ్ రకం 2320రూపాయలని, సన్నవడ్లకు మరో 500రూపాయలను ప్రభుత్వం బోనస్ ఇస్తుందని చెప్పారు. దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని వరి ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని వారు తెలిపారు. తహసిల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో కాజా మొయినుద్దీన్, హాకా సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి, ఏపీఎం మట్టెల సంపత్, మాజీ జెడ్పిటిసి లుగీకురు రవీందర్, అందే స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, నాయకులు చిట్టుమల్ల రవీందర్, బండోజు రాజేందర్, కంది రాజశేఖర్ రెడ్డి, చింతపూల నరేందర్ పటేల్, ఎండి బాబు మియా, సెంటర్ నిర్వాహకులు బుర్ర కుమార్ స్వామి గౌడ్, పూల లచ్చిరెడ్డి, రజనీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఆర్జీలను వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశం**



*జగిత్యాల, అక్టోబర్ 21, ప్రజా జ్యోతి*

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డిలతో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖలవారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 46 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మహిళ మృతి



*జమ్మికుంట, అక్టోబర్21 ( ప్రజాజ్యోతి ):*

రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు ఇంటర్ సిటి ఎక్స్ప్రెస్ రైలు ఢీకొనగా ఓ మహిళ మృతి చెందిన సంఘటన జమ్మికుంట మండలంలో చోటుచేసుకుంది..రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామానికి చెందిన జొన్నల స్వరూప వయసు 41 సంవత్సరాలు తన పత్తి చేనువద్దకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్ళడానికి మార్గ మధ్యలో రైలు పట్టాలు దాటే క్రమంలో దిగువ లైన్ లో వెళ్లే ఇంటర్ సిటి ఎక్సప్రెస్ ప్రమాదవశత్తుగా డీకొనంగా చనిపోయినదని శవాన్ని జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు..

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం



*కోరుట్ల అక్టోబర్ 21 ప్రజాజ్యోతి*

కోరుట్ల పట్టణంలో కాలేజ్ గ్రౌండ్ సమీపంలో ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి అందాజా వయస్సు 40 సంవత్సరాలు గల మృతదేహం ఉంది. ఇట్టి వ్యక్తి మృతదేహం ప్రభుత్వ ఆసుపత్రి కోరుట్ల మార్చురీ గదిలో భద్రపరిచినది. ఇతనిని ఎవరైనా గుర్తుపట్టినచో కోరుట్ల ఎస్సై 8712656790 కోరుట్ల సీఐ 8712656820 సమాచారం అందించగలరు..

# ఘనంగా కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి జన్మదిన వేడుకలు





*కోరుట్ల , అక్టోబర్ 21, ప్రజాజ్యోతి*

జగిత్యాల జిల్లా కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,రైతు సంక్షేమ వాది పన్నాల అంజిరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అయిలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేయించి, బాణసంచా కాల్చి వేడుకలు నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా యువనాయకుడు పన్నాల అంజి రెడ్డి ని మహమ్మద్ నసీర్ శాలువాతో సత్కరించారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, కమిటీ డైరెక్టర్ పాలేపు రాజు, కాంగ్రెస్ నాయకులు దోడ రంజిత్ రెడ్డి, మహమ్మద్ నసీర్, వేల్పుల అంజయ్య, సరికేళ్ల నరేష్, పుండ్ర సాగర్ రెడ్డి, దోడ లింగ రెడ్డి, ఎడ్ల నవీన్, వెల్మాల గంగాధర్, పాలేపు అశోక్, తొట్ల మహేష్, మారాసి గణేష్ తదితరులు పాల్గొన్నారు..

# కంట్రోల్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎండి జమీల్



*కోరుట్ల అక్టోబర్ 21 ప్రజాజ్యోతి*

నేషనల్ క్రైమ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడిగా.నియమించినందుకు సంస్థకు రుణపడి ఉంటానని జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన జమీల్ అహ్మద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జియో భవనంలో నేషనల్ క్రైమ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్ నియామక పత్రం అందజేసినట్లు జమీల్ అహ్మద్ తెలిపారు.ఈ సందర్భంగా సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పాలకూరతో పది లాభాలు



ఆరోగ్యాన్ని ప్రసాదించడంలో 'పాలకూర'ది ప్రత్యేక స్థానం. ఆకుకూరల్లోనే.. ఇదో దివ్యౌషధం! శరీరానికి కావాల్సిన అన్నిరకాల విటమిన్లు, ఖనిజాలకూ ఇది నిలయం. అలాంటి పాలకూరను తినడం వల్ల కలిగే 'పది' అద్భుతమైన ప్రయోజనాలు ఇవి.

**ఐరన్ :** రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తిని పెంచడంలో ఐరన్ కీలకపాత్ర పోషిస్తుంది. 100 గ్రాముల పాలకూర తీసుకుంటే 2.7 మిల్లీ గ్రాముల ఐరన్ మన శరీరానికి లభిస్తుంది.

**కాల్షియం:** మహిళల్లో కాల్షియం లోపిస్తే.. ఎముకలు బలహీనంగా మారుతాయి. ఇక గర్భస్థ శిశువులో ఎముకలు, దంతాల ఎదుగుదలకు కాల్షియం అత్యవసరం. 100 గ్రాముల పాలకూర ద్వారా 99 మైక్రో గ్రాముల కాల్షియం దొరుకుతుంది.

**ఫైబర్ :** జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో ఫైబర్ కు సాటి ఏదీ లేదు. మలబద్దకం సమస్యను తగ్గించడంలోనూ ముందుంటుంది. పాలకూరలో కేలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఆహారం. 100 గ్రాముల పాలకూర తినడం ద్వారా 2.2 గ్రాముల ఫైబర్ మన శరీరానికి అందుతుంది.

**పొటాషియం:** శరీరంలో వివిధ జీవక్రియల నిర్వహణలో పొటాషియం పాత్ర ఎంతో కీలకం. రక్తపోటును అదుపులో ఉంచి, గుండె జబ్బులను నిరోధిస్తుంది. ముఖ్యంగా.. పోస్ట్ మెనోపాజ్ దశలో ఉన్న మహిళలకు ఇది అత్యవసర పోషకం. 100 గ్రాముల పాలకూరను తీసుకోవడం ద్వారా 558 మిల్లీ గ్రాముల పొటాషియం పొందవచ్చు.

**ఫోలెట్ :** పిల్లల కోసం ప్రయతిస్తున్న వారికీ, గర్భిణులకూ ఫోలెట్ ఎంతో అవసరమని వైద్యులు చెబుతున్నారు. గర్భస్థ పిండం ఎదుగుదలకు, అభివృద్ధికి అవసరమైన ముఖ్యమైన పోషకాలలో ఫోలెట్ కూడా ఒకటి. శిశువు మెదడు, వెన్నెముక అభివృద్ధిలోనూ ఇది కీలకంగా ఉంటుంది. 100 గ్రాముల పాలకూరలో 165 మైక్రో గ్రాముల ఫోలెట్ లభిస్తుంది.

**విటమిన్ ఎ:** కంటి చూపును మెరుగు పరచడం, చర్మాన్ని మెరిపించడంలో విటమిన్ ఎ కీలకం. జుట్టు పెరుగుదలకూ సాయపడుతుంది. కాబట్టి, అందాన్ని కాపాడుకోవాలంటే.. పాలకూరను ఆహారంలో భాగం చేసుకోవాల్సిందే! 100 గ్రాముల పాలకూరలో 141 మైక్రో గ్రాముల విటమిన్ ఎ అందుతుంది.

**విటమిన్ సి:** గొప్ప యాంటి ఆక్సిడెంట్ గా పనిచేసే విటమిన్ సి.. గాయాలను నయం చేయడంలో సాయపడుతుంది. అయితే, పాలకూరను ఎక్కువసేపు మరిగిస్తే.. అందులోని విటమిన్ సి ఆవిరైపోతుంది. అందుకే, సలాడ్ రూపంలో తీసుకోవడం మంచిది. 100 గ్రాముల పాలకూర ద్వారా 28.1 మిల్లీగ్రాముల విటమిన్ సి అందుతుంది.

**విటమిన్ కె :** వెన్నునొప్పి, జుట్టు రాలడం అతివలను ఎక్కువగా వేధించే సమస్యలు. వీటిని నివారించడంలో విటమిన్ కె.. ప్రధాన పాత్ర పోషిస్తుంది. 100 గ్రాముల పాలకూర ద్వారా 482.9 మైక్రో గ్రాముల విటమిన్ కె శరీరంలోకి చేరుతుంది.

**సోడియం:** కండరాలు, నాడీ వ్యవస్థ పనితీరు బాగుండాలంటే.. శరీరంలో కావాల్సినంత సోడియం ఉండాలి. శరీరంలో సోడియం తక్కువగా ఉంటే.. తీవ్రమైన తలనొప్పి, కండరాల బలహీనత వేధిస్తాయి. 100 గ్రాముల పాలకూరలో 79 మిల్లీగ్రాముల సోడియం ఉంటుంది.

**మెగ్నీషియం:** హార్మోన్ల నియంత్రణ మొదలుకొని ఎముకల ఆరోగ్యం వరకు అన్నిటినీ మెగ్నీషియం క్రమబద్ధీకరిస్తుంది. 100 గ్రాముల పాలకూర తీసుకోవడం ద్వారా 79 మైక్రో గ్రాముల మెగ్నీషియం లభిస్తుంది.